ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 22.04.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సామాన్య ప్రజలకు పరిశోధనా ఫలాలు అందించడానికి సమగ్ర విధానాన్ని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రతిపాదించారు.

2. ములుగు జిల్లా , నూగూరు వెంకటాపురం మండలం , తెలంగాణ సరిహద్దు ప్రాంతం కర్రె గుట్ట ప్రాంతంలో నిషేదిత సిపిఐ మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

3. రాష్ట్ర ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలు ఈరోజు విడుదలయ్యాయి. ములుగు జిల్లా ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది.

4. వచ్చే మూడు రోజుల్లో ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మరికొన్ని ఇతర జిల్లాల్లో వేడి పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

**REVISED-STARTUP CONCLAVE:**

సామాన్య ప్రజలకు పరిశోధనా ఫలాలు అందించడానికి సమగ్ర విధానాన్ని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రతిపాదించారు. అంకుర పరిశ్రమలతో సహా అణురంగంలో పెట్టుబడులకు ద్వారాలు తెరవనున్నట్లు చెప్పారు. హైదరాబాద్ లో మొట్టమొదటి సారిగా జరిగిన CSIR స్టార్టప్ కాన్ క్లేవ్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... స్టార్టప్ లను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, విజ్ఞాన శాస్త్ర ప్రపంచం కలిసి వచ్చాయని అన్నారు. పేటెంట్ దాఖలు, ఆవిష్కరణలు, స్థిరంగా కొనసాగుతున్న స్టార్టప్ ల సంఖ్య, ప్రస్తుతకాలంలో అనేక రెట్లు అభివృద్ధి చెందాయని అన్నారు. పెరిగిన బడ్జెట్ తో సహా ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని అంటూ... దేశంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి దేశ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి అన్వేషించని రంగాలపై దృష్టి సారించాలని అన్నారు.

**సౌండ్ బైట్ ... జితేంద్ర సింగ్**

MSL

**MULUGU DIST**

ములుగు జిల్లా, నూగూరు వెంకటాపురం మండలం , తెలంగాణ సరిహద్దు ప్రాంతం కర్రె గుట్ట పై జరిగిన కాల్పుల్లో నిషేదిత సిపిఐ మావోయిస్టులు పలువురు మృతి చెందినట్లు తెలుస్తోంది. భద్రతా బలగాలకు , మావోయిస్ట్ ల కు నడుమ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. తెలంగాణ సరిహద్దు అటవీ ప్రాంతంలో ఈ

ఉదయం  నుంచి మావోయిస్టులు , కోబ్రా,  గ్రేహౌండ్ బలగాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరుగుతున్నాయి.  ఈ కాల్పుల్లో  పలువురు మావోయిస్టులు మృతి చెందినట్లు భావిస్తున్నారు.   మధ్యాహ్నం అయినప్పటికీ కాల్పులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.  ఎదురు కాల్పుల్లో  సిపిఐ మావోయిస్ట్ అధినేత హిడ్మా ఉన్నాడనే నేపంతో ఛత్తీస్గడ్ , తెలంగాణ రాష్ట్ర బలగాలు కర్రె గుట్ట  లను చుట్టుముట్టారని సమాచారం.

పిటిసి, ములుగు

**TSBIE:**
రాష్ట్ర ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలు  ఈరోజు విడుదలయ్యాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్, వొకేషనల్ పరీక్షల ఫలితాలను  ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క  హైదరాబాద్ లో విడుదల చేశారు.  మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా  ద్వితీయ సంవత్సరంలో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదైం  ది. ఈ ఫలితాల విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి... గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం పెరిగిందని చెప్పారు.

**సౌండ్ బైట్ ... భట్టి విక్రమార్క**

ములుగు జిల్లా 80.12 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే జిల్లా అగ్రస్థానంలో నిలవగా, 54.93 శాతం ఉత్తీర్ణతతో కామారెడ్డి చివరి స్థానంలో నిలిచింది.

**PN**

**UPSE RESULTS:**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ UPSE - 2024 సివిల్ సర్వీసెస్ తుది పరీక్షా ఫలితాలు ప్రకటించింది. ఈ ఫలితాల ప్రకారం 725 మంది పురుషులు, 284 మంది మహిళలతో సహా 1,009 అభ్యర్థులను నియామకానికి UPSE సిఫారసు చేసింది. శక్తి దూబే 2024 సివిల్ సర్వీసెస్ పరీక్షలో మొదటి స్థానాన్ని సాధించారు.

**NSD**

**POPE-FUNERAL:**

క్యాథలిక్ క్రైస్తవ మత పీఠాధిపతి పోప్ ఫ్రాన్సిస్ భౌతిక కాయానికి ఈ శనివారం St. Peter's Square లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఈరోజు వాటికన్ లో సమావేశమైన కార్డినల్స్ నిర్ణయించారు. పోప్ ఫ్రాన్సిస్ భౌతిక కాయాన్ని రేపు St. Peter's Basilica లో ప్రజల సందర్శన కోసం ఉంచుతారు. ప్రపంచ దేశాల నుంచి నాయకులు, ప్రతినిధులు పోప్ అంత్యక్రియలకు హాజరవుతారు.

NSD

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**VP-CONSTITUTION:**

రాజ్యాంగంలోని విషయాన్ని నిర్ణయించడంలో ఎన్నికైన ప్రతినిధులే - అంతిమ యజమానులని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్ పేర్కొన్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ... ఈ విషయంలో పార్లమెంటే అత్యున్నతమైనదని నొక్కి చెప్పారు. పార్లమెంటు కంటే మించిన ఏ అధికారాన్నీ రాజ్యాంగం ఊహించలేదని కూడా ఆయన పేర్కొన్నారు.

**(S/B)**

పౌరులు తమ వ్యక్తీకరణలు , కోరికలు, ఇష్టాలను ప్రతిబింబించేలా రాజ్యాంగం ప్రకారం తమ ప్రతినిధులను ఎన్నుకున్నారనీ అన్నారు.

NSD

**సింగరేణి**

ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్ , ఎయిమ్స్ తదితర కోర్సుల ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సింగరేణి కార్మికుల, అధికారుల పిల్లలకు ఇప్పటి వరకు ఇస్తున్న వార్షిక స్కాలర్ షిప్ మొత్తాన్ని 10 వేల రూపాయల నుండి 16 వేల రూపాయలకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కనీస ర్యాంక్ 2 వేల నుండి 8 వేల లోపు వరకు పెంచినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. కార్మికుల పిల్లలను ఉన్నత చదువుల పట్ల ఆసక్తి పెంచడానికి , ప్రోత్సహించడానికి 1998లో ఈ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశ పెట్టారు.

**PN**

**WEATHER:**

వచ్చే మూడు రోజుల్లో ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మరికొన్ని ఇతర జిల్లాల్లో వేడి పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మూడు రోజుల్లోను గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉందని కూడా ఆ శాఖ పేర్కొంది. కాగా, గడిచిన 24 గంటల్లో మహబూబ్ నగర్ జిల్లాలో అక్కడక్కడా వగడళ్ల వర్షం కురిసినట్లు నివేదికలు అందాయి.

**PN**

**HEATWAVE :**

మరోవైపు తీవ్రమైన వేడి గాలుల పరిస్థితుల నుండి కార్మికులు , కూలీలను రక్షించడానికి అవసరమైన అత్యవసర చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. కేంద్ర కార్మిక , ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ ... ఈ విషయమై అన్ని రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు , నిర్వాహకులకు మంత్రిత్వ శాఖ ఒక లేఖ రాసినట్లు చెప్పారు.

NSD

**MAHESH-ED:**

హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ సంస్థలైన సాయి సూర్యా డెవలపర్స్, సూరాన గ్రూప్ లతో జరుగుతున్న మనీ లాండరింగ్ దర్యాప్తుకు సంబంధించి టాలీవుడ్ సినీనటుడు మహేష్ బాబును ఈనెల 28న ప్రశ్నించేందుకు ఎన్ ఫోర్స్ మెంట్

డైరెక్టరేట్ ఆయనకు సమన్లు జారీ చేసింది. సాయి సూర్యా డెవలపర్స్ నుంచి మహేష్ బాబు 2.5 కోట్ల రూపాయలు అందుకున్నట్లు వస్తున్న ఆరోపణలను ఈడీ పరిశీలిస్తోంది.

**DESK**

**DAY IPL:**

ఐపిఎల్ టి20 లో భాగంగా లక్నో లోని భారతరత్న శ్రీ అటల్ బీహారి వాజ్ పాయ్ ఎకనా క్రికెట్ స్టేడియంలో ఈరోజు లక్నో సూపర్ జెయింట్స్ జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో ఆడుతుంది. మ్యాచ్ ఈరోజు రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ఢిల్లీ జట్టు ప్రస్తుత పాయింట్ల పట్టికలో 2వ స్థానంలో ఉండగా, లక్నో జట్టు 5వ స్థానంలో నిలిచింది.

**NSD**

**NYAY PE CHARCHA 2025:**

సమాజంలో సామాన్య వ్యక్తి ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా సాధికారత పొందనట్లైతే నిజమైన అభివృద్ధి సాధించినట్టేనని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన సామాజిక న్యాయ్ పే చర్చా 2025 ను ఉద్దేశించి మాట్లాడుతూ మంత్రి... డాక్టర్ అంబేద్కర్ కలలు గన్న సమానత్వం, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతిపై చర్చలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు.

**BITE: DR. VIRENDRA KUMAR**

**NSD**

ఎండ్

ఆకాశవాణి  ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి      రాత్రి 7 గంటల    05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 22nd APRIL, 2025**
**SDP:HR (Released at 16:32) PAGE NO: 01**

**WEATHER:** Heatwave conditions likely to prevail at isolated places in Adilabad, Komaram Bheem Asifabad, Mancherial, Nirmal, and few other districts of Telangana during the next three days. Meteorological Centre said in its daily weather report that maximum temperatures are expected to gradually rise by 2 to 3 degrees Celsius during the next three days. According to media reports, hailstorm occurred at isolated places in the Mahabubnagar district in the past 24 hours. Adilabad recorded the highest maximum temperature of 43.8 degrees celsius yesterday, the report added. PN 8

**TSBIE:** The Telangana State Board of Intermediate Education (TSBIE) has officially declared results of the Intermediate First and Second Year examinations. Deputy Chief Minister Bhatti Vikramarka released the results at Intermediate Board office in Hyderabad today. An overall pass percentage of 65.96 per cent was recorded in the first year examination while 65.65 per cent in the second year. Addressing the media after the announcement, the Deputy Chief Minister said this year saw an improvement in pass percentages compared to the previous year, with girls outperforming boys in both first and second years.(**SB)** Mulugu district secured the top position with a pass percentage of 80.12 per cent, while Kamareddy stood last with 54.93 per cent. The Intermediate, Advanced Supplementary Examinations are scheduled to begin from May 22. PN 11

**NYAY PE CHARCHA 2025:** Union Minister for Social Justice and Empowerment, Dr. Virendra Kumar, has said that true development cannot be envisioned unless the person standing at the last mile is financially, socially, and educationally empowered. Addressing the Samajik Nyay Pe Charcha 2025 in New Delhi, the Minister emphasized that the event aims to foster discussions on the upliftment of underprivileged sections of the society, to whom Dr.Ambedkar dreamt of providing equality. (**BYTE- Dr Virendra Kumar)** NSD 7

**HM:EARTH DAY:** Union Home Minister Amit Shah extended greetings to the people on World Earth Day. In a social media post, he said that Mother Earth cradles life and nurtures the ecosystem essential for growth and evolution. Shah

emphasized the responsibility to reciprocate this benevolence by taking utmost care to protect and enhance the health of the planet. NSD 5



**UPSC RESULTS:** Union Public Service Commission, UPSC, has announced the final results of its civil services exam 2024. The UPSC has recommended a total number of 1009 candidates for appointment, with 725 men and 284 women. The top 25 candidates comprise 11 women and 14 men with the top five candidates comprising three women and two men. Shakti Dubey has secured the first position in the Civil Services Examination, 2024. NSD 6

**COLLECTOR:** Hyderabad Collector Anudeep Durishetty today asked the revenue department officials to initiate necessary measures to protect 12-acre prime government land worth1,200 crore rupees on Road No. 12 in Banjara Hills. He inspected the site and reviewed the progress of fencing works. He also inspected the work done by Global Positioning System to determine the boundaries of the government land and to prevent any encroachment on the vacant government land. PTC/HYD 6

**MAHESH-ED:** The Enforcement Directorate (ED) has summoned actor Mahesh Babu for questioning on 28TH of this month in connection with an ongoing money laundering probe involving Sai Surya Developers and the Surana Group, real estate firms based in Hyderabad. The ED is examining Mahesh Babu's financial transactions with Sai Surya Developers as part of its money laundering probe—specifically focusing on the 2.5 crore rupees he allegedly received in cash. According to the ED sources, the actor was paid a total of 5.9 crore rupees for promoting the group's projects, with 3.4 crore rupees routed through official banking channels and the rest in cash. The investigators are probing the legality and source of the cash component, suspecting that it may have originated from funds collected from investors who were allegedly cheated by the developers, honour agreements. DESK 12

**DAY IPL T20:** In IPL T20 Cricket, Lucknow Super Giants will take on the Delhi Capitals at Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium in Lucknow this evening. The match is scheduled to begin at 7:30 PM. Delhi currently holds the second place in the standings, while Lucknow is placed at fifth. NSD 4



**GADDAR AWARDS:** Deputy chief minister Bhatti Vikramarka has reaffirmed the Congress government's commitment to promoting the film industry in the

State. Speaking at a press conference on the Gaddar Telangana Film Awards function, Deputy Chief Minister said the government will support not only Telugu films but also Urdu cinema, reflecting the State's cultural diversity. Bhatti Vikramarka paid tribute to the late Gaddar and said children to the elderly, Gaddar's style and songs are widely imitated. He said instituting awards in his name is a matter of pride. The Deputy Chief Minister said awardees will receive both a cash prize and a certificate of appreciation. Telangana Film Development Corporation Chairman Dil Raju, who attended the event, announced that the awards ceremony will take place on June 14 at HICC, Hyderabad. PN 11

**VP-CONSTITUTION:** Vice-President Jagdeep Dhankhar has said that elected representatives are the ultimate masters in determining the content of the Constitution. Speaking at an event at Delhi University, the Vice-President emphasized that Parliament is supreme. He also stated that the Constitution does not envision any authority above Parliament. **(S/B)** The Vice-President further added that citizens have chosen their representatives under the Constitution to reflect their expressions, desires, and will, and that they hold these representatives accountable during elections. NSD 8

**HEATWAVE :**The Union Government has issued heat wave advisory to States and Union Territories to take urgent steps to safeguard workers and labourers from extreme heatwave conditions. Talking to reporters in New Delhi, Labour and Employment Minister Mansukh Mandaviya said that the Ministry has written a letter to all Chief Secretaries and Administrators of States and UTs in this regard. He said, States and UTs have been advised to issue directions to employers, industries, and construction companies to implement effective heatwave mitigation measures for workers. NSD 7

**POPE-FUNERAL:**The funeral of Pope Francis will be held on Saturday. The Vatican in a statement said, the funeral ceremony will take place at the Basilica of Saint Mary Major in Rome. A slew of world leaders and foreign dignitaries are set to attend the funeral. The pope's casket will be moved from the chapel of the Santa Marta residence into St. Peter's Basilica in Vatican city tomorrow for public viewing. NSD 5



**PONNAM:** Transport Minister and Hyderabad In-charge Minister Ponnam Prabhakar accused Union Minister Bandi Sanjay, of violating the election code by making provocative religious statements in the run-up to the Hyderabad Local Body MLC elections. Speaking to the media at Gandhi Bhavan today, Prabhakar said the Congress will file a formal complaint with the Election Commission, demanding immediate action. Prabhakar strongly condemned Bandi Sanjay's

public appeal that “Hindutva supporters should vote for the BJP”, calling it a direct attempt to polarise voters on religious lines. PN 8

**STARTUP:** Union Science and Technology Minister Dr Jitendra Singh pitched for holistic approach for bringing the fruits of the research for the benefit of the common people. He said gates will be opened up for investments in nuclear sector including for Start-ups. Speaking after inaugurating the first of its kind CSIR Start-up Conclave in Hyderabad, Union Minister said the government and scientific world have come together to promote start-ups. Stating that various sectors have been opened for investments, he announced that the nuclear sector will be opened this year. Stating that the patent filing, innovation and number of start-ups that are sustaining has gone up multi-fold these days, The minister said various measures taken by the government including increased budget are giving results. He wanted unexplored sectors be focussed to speed up the country's economic growth to become the 3rd biggest economy in the country. **(Soundbyte- Dr. Jitendra Singh)** The Startup conclave has been held by the CSIR laboratories in Hyderabad, with the theme of catalysing innovation and connecting ecosystems and has displayed about 70 startups. MSM/MSL 15

**HEADLINES**

1. Union Science and Technology Minister Dr Jitendra Singh pitches for holistic approach for bringing the fruits of the research for the benefit of common people.
2. Deputy Chief Minister says State government will support not only Telugu cinema but also Urdu, reflecting the State's cultural diversity.
3. Telangana Intermediate examination results declared, Mulugu district tops in pass percentage.
4. Vice-President Jagdeep Dhankhar says elected representatives are the ultimate masters in determining the content of the Constitution

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 22nd APRIL, 2025**
**SDP:HR (Released at 16:52) PAGE NO: 05**

**ORDER**

START UP - VP CONSTITUTION – TSBIE — UPSC RESULTS - NYAY PE CHARCHA - HM EARTH DAY

**BREAK**

POPE FUNERAL - GADDAR AWARDS - PONNAM –MAHESH ED – WEATHER – HEATWAVE – IPL – COLLECTOR – OTHER ITEMS IF ANY...